షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 28 అక్టోబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 28 October 2024 PAGES : 8 PRICE : 5/-

## బీజేపీ మా సైద్ధాంతిక విరోధి...
# డీఎంకే మా రాజకీయ ప్రత్యర్థి

- రాజకీయ పార్టీ స్థాపించిన తమిళ హీరో విజయ్
- విల్లుపురం జిల్లాలో భారీ బహిరంగ సభ
- సమాజాన్ని విచ్ఛిన్నం చేసేవాళ్లే తమకు మొదటి శత్రువులన్న విజయ్
- డీఎంకేపై పరోక్ష విమర్శలు
- వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని ప్రకటన
- ఎంజీఆర్, ఎన్టీఆర్ స్ఫూర్తితోనే..రాజకీయాల్లో
- పెరియార్ ఈవీ రామసామి, కె. కామరాజ్, బాబాసాహెబ్ అంబేద్కర్, వేలు నాచియార్, అంజలై అమ్మాళ్ వేసిన బాటలోనే తమిళగ వెట్రి కజగం (టీవీకే) పయనిస్తుంది
- సినిమాల్లో హీరోగా నటిస్తూ తాను అత్యున్నత శిఖరాల్లో అధిరోహించారు
- తన ఈ రాజకీయ ప్రయాణంలో మహిళలు కీలక పాత్ర పోషించబోతున్నారు

2లో





## మహిళాభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ

- డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క
- వడ్డీ లేని రుణాలు ఇచ్చి మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతుంది
- ఈ ఏడాది మహిళలకు వడ్డీ లేని రుణాలు రూ.25 వేల కోట్లు పంపిణీ చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం
- మహిళలకు వడ్డీలేని రుణాలు ఇచ్చి బస్సులు కొనుగోలు చేయిస్తాం

ఖమ్మం

మహిళాభివృద్ధిలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలువనుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పాడిన ప్రజా ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు ఇచ్చి మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతుందని చెప్పారు. ఈ ఏడాది మహిళలకు - మిగతా3లో

## మూసీకి పునరుజ్జీవం
# కల్పిద్దాం

- సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు
- హైదరాబాద్ నగర అభివృద్ధిలో యాదవ సోదరుల పాత్ర కాదనలేనిది
- ఇక నుంచి ప్రతీ ఏడాది సదర్ సమ్మేళనం అధికారికంగా నిర్వహించాలని ఈ వేదిక నుంచి అధికారులకు ఆదేశాలు
- యాదవులు రాకీయంగా ఎదగాలని అనిల్ కుమార్ యాదవ్‌ను రాజ్యసభకు పంపించాం
- రాబోయే రోజుల్లో రాజకీయాల్లో యాదవ సోదరులకు సముచిత స్థానం కల్పిస్తాం
- ఈ నగరం అభివృద్ధి చేయడానికి యాదవ సోదరులు అండగా నిలబడాలి



హైదరాబాద్

మురికి కూపంగా మారిన మూసీకి పునరుజ్జీవం కల్పిద్దామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో తెలంగాణ సదర్ సమ్మేళనం జరిగింది. సదర్ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, సింగర్ రాహుల్ సిప్లిగంజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి - మిగతా3లో



## డిజిటల్ అరెస్టులపై అవగాహన అవసరం

- 'మన్ కీ బాత్'లో మోదీ
- సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ఏ దర్యాప్తు సంస్థ కూడా ఫోన్ ద్వారా కానీ వీడియో కాల్ ద్వారా కానీ విచారణ చేపట్టదని స్పష్టం
- డిజిటల్ అరెస్టు బాధితుల్లో అన్ని వర్గాల వారు, అన్ని వయసుల వారు ఉన్నారు
- కష్టపడి సంపాదించుకున్న లక్షలాది రూపాయలు పోగొట్టుకున్న వాళ్లు కూడా చాలా మందే ఉన్నారు.

## పోచారం మున్సిపాలిటీ చౌదరి గూడలో
# జోరుగా అక్రమ నిర్మాణాలు

- పట్టించుకోని అధికారులు
- అనుమతులు జి ప్లస్ టు ఉంటే నిర్మాణాలు మాత్రం నాలుగు,ఐదు అంతస్తులు
- వారికి సహకరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- కిందిస్థాయి సిబ్బంది





**షణ్ముఖ వెలుగు ఘట్కేసర్ ప్రతినిధి అక్టోబరు 27** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఘట్ కేసర్ మండల పోచారం మున్సిపాలిటీ చౌదరిగూడలో అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతుంది. ఈ అక్రమ నిర్మాణాలకు స్వయంగా టౌన్ ప్లానింగ్ అధికారులు వారి కింది స్థాయి సిబ్బంది సహకరిస్తున్నారని ఆరోపణలున్నాయి అనుమతులు ఉన్నా లేకున్నా సరే టౌన్ ప్లానింగ్ అధికారులను ప్రసన్నం చేసుకుంటే చాలు నాలుగు లేదా ఐదు అంతస్తుల వరకు నిర్మాణం చేసుకోవచ్చు. పోచారం మున్సిపాలిటీలో అధికారుల మీద ఓవైపు ఆరోపణలు మరోవైపు విమర్శలు వస్తున్నా అధికారుల తీరు మారడం లేదని అనుకుంటున్నారు అధికారుల అవినీతిపై అక్రమ సంపాదన పై విమర్శలు గుప్పుమంటున్నా లైట్ గా తీసుకుంటున్న అధికారులు మాత్రం అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతూ అక్రమ నిర్మాణ దారులకు సహకరిస్తూ మున్సిపాలిటీ ఆదాయానికి భారీగా గండి కొడుతూ వారి జేబులు మాత్రం నింపుకుంటున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి. దీనికి ఉదాహరణగా వెంకటాపురం వెళ్లే దారిలో జి ప్లస్ టు అనుమతులు ఉంటే నాలుగు ఐదు అంతస్తులు నిర్మిస్తున్న నిర్మాణ దారుడు ఆ నిర్మాణదారునికి టౌన్ ప్లానింగ్ అధికారులు కిందిస్థాయి సిబ్బంది సహాయ సహకారాలు మెండుగా ఉన్నాయని గుసగుసలాడుతున్న స్థానిక ప్రజలు ఇదంతా మున్సిపాలిటీ కమిషనర్ కు తెలిసే జరుగుతుందా లేక తెలియకుండా జరుగుతుందా అనేది ప్రశ్నార్థకం..? ఏది ఏమైనా టౌన్ ప్లానింగ్ అధికారులు ఇప్పటికైనా అక్రమ నిర్మాణదారులకు సహకరించకుండా వారిచ్చే ముడుపులకు ఆశపడకుండా మున్సిపాలిటీ ఆదాయానికి గండి పడకుండా కాపాడాలని స్థానికులు కోరుతున్నారు

## చంద్రయాన్-5 ప్రాజెక్ట్
# చాలా భారీ మిషన్



- రానున్న సంవత్సరాలలో చంద్రయాన్-4, 5
- శాంపిల్ రిటర్న్ మిషన్ చంద్రయాన్-4 మరో రెండేళ్ల తర్వాత అంటే 2028లో ప్రారంభమయ్యే అవకాశం
- జపాన్ అంతరిక్ష పరిశోధన సంస్థ జగ్జాతో చంద్రయాన్-5 మిషన్ ప్రయోగం
- రానున్న దశాబ్దంలో స్పేస్ ఎకానమీలో ప్రపంచ భాగస్వామ్యంలో భారత్ కనీసం10 శాతం మేర సహకారం
- అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్



## బెంగాల్‌లో శాంతి నొలకొనాలంటే సరిహద్దు చొరబాట్లు ఆగాలి

- సరిహద్దు చొరబాట్లను నిలిపివేస్తేనే పశ్చిమబెంగాల్‌లో శాంత నెలకొంటుందని
- 2026లో మార్పును కోరుకోండి. మేము ఈ చొరబాట్లకు అడ్డుకట్ట వేస్తాం.
- "సరిహద్దులు అతిక్రమణను అడ్డుకునేందుకు చట్టపరమైన మార్గం లేనప్పుడు అక్రమ వలసలు చోటుచేసుకుంటాయి.
- కేంద్ర హోమంత్రి అమిత్‌షా

# విలువలతో కూడిన రాజకీయాలకు దిక్సూచి మాజీ ఎమ్మెల్యే ఓంకార్










**అమరజీవి పాకాల టైగర్ మద్ది కాయల ఓంకార్ చిత్రపటాలతో పట్టణంలో భారీ ర్యాలీ**

**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి అక్టోబరు 27:** నీతి నిజాయితీ విలువలతో కూడిన రాజకీయాలకు నిలువుటద్దం పాకాల టైగర్ మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ అని ఆయన ఆచరణ నేటి తరానికి ఎంతో అనుసరణీయం ఆదర్శం అని ఎం సిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పెద్దారపు రమేష్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) వ్యవస్థాపకులు మాజీ ఎమ్మెల్యే అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్16వ వర్ధంతి పక్షోత్సవాలు నర్సంపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సంపేట పట్టణంలో ఆయన ఆశయాలను సాధిస్తాం అని ఓంకార్ చిత్రపటాలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. అంగడి సెంటర్ లోని ఓంకార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వర్తమాన రాజకీయాలు మార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానం మన కర్తవ్యం అనే అంశంపై నర్సంపేట లోని ఓంకార్ భవన్ ఆవరణలో పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన సెమినార్ జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాదగోని రవి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం ముసుగులో సంపదను కార్పోరేట్ శక్తులకు పెట్టుబడుదారులకు అప్పనంగా కట్టబెట్టి తమ స్వార్థ రాజకీయ అధికారం కోసం ప్రజల జీవితాలను తాకట్టు పెట్టిన బూర్జువా భూస్వామ్య దోపిడి మనువాద పాలకులకు ప్రత్యామ్నాయంగా కమ్యూనిస్టులు సామాజిక శక్తులు ఐక్యంగా బలమైన ప్రజా ఉద్యమాలను చేపట్టాలన్నారు. అందుకు అసెంబ్లీ టైగర్ గా ప్రజల మన్ననలు పొందిన అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ చూపిన బాటలో ముందుకు సాగాలని వర్గ సామాజిక పోరాటాలను బలోపేతం చేయాలని రాజకీయ విలువలను పెంపొందించాలని అట్టడుగు వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. మార్క్సిజాన్ని అంబేద్కర్ ఆలోచన విధానాలను అమలు చేయడమే భారతదేశంలో కష్టజీవుల సమస్యలకు సామాజిక అణిచివేత లకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి ఎన్ రెడ్డి హంసారెడ్డి ,మంద రవి జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెబోయిన చంద్రయ్య కుసుంబ బాబురావు వంగల రాగసుధ నాగెల్లి కొంరయ్య, గడ్డం నాగార్జున ,మాస్ సావిత్రి జిల్లా కమిటీ సభ్యులు కొత్తకొండ రాజమౌళి కేశెట్టి సదానందం సింగతి మల్లికార్జున్ కలకోట్ల యాదగిరి, గటికె జమున మార్త నాగరాజు, యండి మాషూక్ ,సిరిబొమ్మల బాస్కర్ తదితరులతో పాటు వందల మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెండెం కట్టయ్య ఆశయాలను కొనసాగిస్తాం





**రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం రామానంద్**

**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి అక్టోబరు 27:** స్వాతంత్ర్య సమరయోధుడు నర్సంపేట నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కీర్తిశేషులు స్వర్గీయ పెండెం కట్టయ్య ఆశయాలను కొనసాగిస్తామని రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. కీర్తిశేషులు స్వర్గీయ పెండెం కట్టయ్య 27వ వర్ధంతి సందర్భంగా నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో నర్సంపేట బస్టాండ్ సెంటర్ వద్ద కట్టయ్య విగ్రహనికి పూలమాలలు వేసి పలువురు నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా వారి మనుమడు తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు నర్సంపేట ప్రాంత సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెండెం కట్టయ్య ఆశయాలను నా రాజకీయ గురువర్యులు పెద్దలు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నాయకత్వంలో ఆశయాలను నెరవేరుస్తామన్నారు. పెండెం కట్టయ్య నర్సంపేట ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ మూడు రంగుల జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా ఈ ప్రాంత కమ్యూనిస్టు నాయకులతో ఎన్నో పోరాటాలను ఎన్నో ఉద్యమాలు చేసిన చరిత్ర గల నాయకుడని గుర్తు చేశారు. కొంత కాలం తరువాత అనారోగ్యంతో మరణించడం బాధాకరమని వారు కన్న కళలను నేడు మన ప్రియతమ నాయకులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పట్టుదలతో ఎన్నో యేండ్ల పోరాటం కృషి పలితమే నేడు నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మూడు రంగుల జెండా ఎగురుటకు కారణమైందన్నారు. నర్సంపేట కాంగ్రెస్ జెండా ఎగరడం తో మా తాత కట్టయ్య ఆత్మకు శాంతి చేకూరిందని ఆశిస్తున్నామన్నారు. అంతే కాకుండా వారి ఆశయా సాధనల కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఎల్లవేళలా కృషి చేస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ డీసీసీ అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్ రావు నర్సంపేట మున్సిపల్ లీడర్ ఫ్లోర్ లీడర్ సాంబయ్యగౌడ్ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్ మార్కెట్ డైరెక్టర్లు కొల్లూరి మధుకర్ అయూబ్ ఖాన్ ఓబీసి జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ మాజీ సర్పంచ్ చిలువేరు రజినిభారతి,పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి కూమర్ మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్ ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మేరుగు సాంబయ్య మైనారిటి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మసూద్ బాయ్ మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ పద్మ బాయి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మల పెల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబీ వంశీకృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి గుంటి వీర ప్రకాష్ పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు మోటం రవికుమార్ చిప్ప నాగ పట్టణ ప్రచార కార్యదర్శి జన్ను మురళి మాజీ వార్డు సభ్యులు వడ్డే కుమారస్వామి సీనియర్ నాయకులు తొగర్ చెన్నారెడ్డి బీరం భరత్ రెడ్డి బూర సుమన్ గౌడ్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొంత రంజిత్ 1వ వార్డు అధ్యక్షులు లాక్కార్స్ రమేష్ 8వ వార్డు అధ్యక్షులు గిరగాని రమేష్ 17వ వార్డు అధ్యక్షులు అప్పాల శ్రీకాంత్ కొప్పు అశోక్ గోపు మహేందర్ రెడ్డి,గద్ద సంజీవ గద్ద జ్యోతి దేశి లక్ష్మి గద్ద అఖిల్ దేశి సాయిపటేల్ రాయపురం పెద్దరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఫెడరేషన్ సెక్రటరీ గా గుండేటి హరికృష్ణ గౌడ్ ఎన్నిక




**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి అక్టోబరు 27:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాలనీల సంక్షేమ సంఘాల సమాఖ్య ఫెడరేషన్ చైర్మన్ రాపోలు రాములు వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 2024 నుండి 2026 రెండు సంవత్సరాలకు చెంగిచర్ల శివ దుర్గ నగర్ కాలనీ నుండి గుండేటి హరికృష్ణ గౌడ్ ను సెక్రటరీ గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గుండేటి హరికృష్ణ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నన్ను సెక్రటరీగా ఎన్నుకున్నందుకు ఫెడరేషన్ చైర్మన్ రాపోలు రాములు,వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలుపుతూ ఫెడరేషన్ సెక్రెటరీగా సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నానన్నారు.

# బాణాసంచా విక్రయాలకు అనుమతులు తప్పనిసరి









**దీపావళికి భద్రతా ప్రమాణాలు పాటించాలి**

**ప్రజల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాబోయే దీపావళిని ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలి**

**నిర్మల్ జిల్లా.. ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల**

**షణ్ముఖ వెలుగు నిర్మల్ ప్రతినిధి అక్టోబరు 27:** అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేస్తే ప్రేలుడు పదార్థాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిర్మల్ జిల్లా పట్టణ పరిసర ప్రాంత పరిధి లోని ఆయా గ్రామాలలో ఎలాంటి అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేసినా సరైన భద్రతా ప్రమాణాలు లేకుండా దుకాణాలు ఏర్పాటు చేసినా విక్రయాలు జరిపిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. దీపావళి పండుగ పురస్కరించుకుని బాణాసంచా తయారీ విక్రయదారులు పై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా విక్రయాలు జరిపితే చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్పీ అన్నారు.

## కీశే.సత్తెమ్మ కు నివాళులు అర్పించిన మోకుదెబ్బ నాయకులు



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి అక్టోబరు 27:** నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు నెక్కొండ మాజీ వైస్ ఎంపిపి. దొనికెల సారంగపాణి గౌడ్ మాతృమూర్తి సత్తెమ్మ స్వర్గస్తులయ్యారు. విషయం తెలిసిన మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ఆమె స్వగృహంలో ఆదివారం సత్తెమ్మ పార్థీవ దేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కీ శే. సత్తెమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు సొల్తీ సారయ్య గౌడ్ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్,గౌరవ సలహాదారులు మాచర్ల ఐలుమల్లు గౌడ్,రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్,నెక్కొండ చెన్నారావు పేట మండలాల మోకుదెబ్బ అధ్యక్షులు లింగాల వెంకట్ గౌడ్,గోడిశాల మల్లయ్య గౌడ్,పులి ప్రసాద్ గౌడ్,బీసీ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి సాంబరాతి మల్లేశం మాచర్ల నారాయణ గౌడ్ బూరగాని సతీష్ గౌడ్ వెంకటేశ్వర్లు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## కీశే.గణపతి గౌడ్ కు నివాళులు అర్పించిన మోకుదెబ్బ నాయకులు



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి అక్టోబరు 27:** నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండలం శనిగరం గ్రామంలో కక్కెర్ల గణపతి గౌడ్ అనారోగ్యంతో ఆదివారం స్వర్గస్తులయ్యారు. విషయం తెలిసిన మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ఆయన స్వగృహంలో ఆదివారం గణపతి గౌడ్ పార్థీవ దేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కీ శే. గణపతి గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి లు కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, ఊడ్గుల ప్రవీణ్ గౌడ్ మాజీ వైస్ ఎంపిపి గందె శ్రీనివాస్ గుప్తా మాజీ సర్పంచ్ ఊటుకూరి అశోక్ గౌడ్ పెరుమాండ్ల సదయ్య గౌడ్ ఉట్కూరి రాజేందర్ గౌడ్ గౌడ సంఘం అధ్యక్షులు బూర కృష్ణ గౌడ్ అనంతుల వెంకటేష్ గౌడ్ కక్కెర్ల గోపి గౌడ్ గడ్డమీది భాస్కర్ గౌడ్ శోభన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న నాగన్న ను పరామర్శించిన ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబరు 27:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీకృష్ణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వనపర్తి జిల్లా మదనాపురం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగన్న ను పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతరం చరవాణిలో మాట్లాడి క్షేమ సమాచారం తెలుసుకుని పరామర్శించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ తిరుపతి రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ మాజి ఎంపీపీ మహదేవన్ గౌడ్ మార్కెట్ డైరక్టర్ విజయ్ నాయకులు సాయి బాబా రవి తదితరులు పాల్గొన్నారు.

## రాపుల్స్ యూత్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కు ఘన సన్మానం



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 27:** ఇటీవల ఎన్నికైన మార్కెట్ కమిటీ డైరెక్టర్ బద్దం రాధ సుధాకర్ రెడ్డి లతో పాటు మండల బీసీ సెల్ కార్యదర్శి రమేష్ లను మండలంలోని కొత్త దాంరాజ్ పల్లి గ్రామానికి చెందిన రాపుల్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో రాపుల్స్ యూత్ అధ్యక్షులు సింగు నరేందర్,ఉపాధ్యక్షులు మామిడాల శ్రీనివాస్ యూత్ సభ్యులు బద్దం శ్రీనివాస్ రెడ్డి ప్రశాంత్ తిరుపతి రాకేష్ మహేష్ కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సభ్యులు గడ్డం నవీన్ నిగ రవి సుధాకర్ మధు సంతోష్ అశోక్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పి ఉమా మహేశ్వరరావు





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 27:** వార్షిక తనిఖీల్లో భాగంగా ఆదివారం మల్లాపూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి రికార్డులను తనిఖీ చేసిన మెట్ పల్లి డీఎస్పీ ఉమా మహేశ్వర రావు. పోలీస్ స్టేషన్ పరిధికి సంబంధించిన కేసులు నమోదు అవుతున్న ఇన్ఫర్మేషన్ రికార్డులను పిటిషన్ రిజిస్టర్, ప్రాపర్టీ రిజిస్టర్, పెండింగ్ లో ఉన్న కేసుల ఫైళ్లను కోర్టులో పెండింగ్ లో ఉన్న ఫైళ్లను పరిశీలించారు. కేసులో నిందితులకు శిక్షలు పడేలా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు చేపట్టాలని ఎస్సై కిరణ్ కుమార్ కు సూచించారు. స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు హిస్టరీ షీటర్ల పై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలని చెప్పారు. కమ్యూనిటీ పోలీసులలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలకు సైబర్ నేరాలు ట్రాఫిక్, గంజాయి గుట్కా గుడుంబా అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో డిఎస్పి ఉమామహేశ్వర్ తో కలిసి మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి ఎస్సై కిరణ్ కుమార్ మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి సిఐ కిరణ్ కుమార్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మెలిగి పేట గోదావరి నదిలో మునిగి ఆంధ్రప్రదేశ్ నివాసి మృతి





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 27:** గోదావరి నదిలో మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని మొగిలిపేట గ్రామంలో జరిగింది. స్థానికుల కథనం మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బాపట్ల జిల్లా ఇంకొల్లు గ్రామానికి చెందిన వెంకటేశ్ ( 26 ) గత కొన్ని రోజులుగా మొగిలిపేట గ్రామంలో మేస్త్రి పని చేస్తూ జీవనాన్ని సాగిస్తున్నారు. ఇదే క్రమంలో ఆదివారం సెలవు దినం కావడంతో స్నేహితులతో కలిసి స్నానం చేయడానికి గోదావరిలోకి వెళ్ళారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు నదిలో మునిగి చనిపోయినట్లు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతిని వివరాలతో పాటు ఘటన ఎలా జరిగిందని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు..

## బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎల్ ఒసి ల పంపిణీ

హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి అక్టోబరు 27:** వీణ వంక మండలంలో ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స నిమిత్తం తెలంగాణ ప్రభుత్వానికి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు వద్ద దరఖాస్తు చేసుకోగా వారికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎల్ ఓ సి లను పలువురు బాధితులకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రణవ్ బాబు అందజేశారు వీణ వంక మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన వేముల సాగర్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు (60,000) రూపాయలను మల్లన్న పల్లి గ్రామానికి చెందిన అమ్ముల కొమురమ్మ కు ఎల్ ఓ సి (1,00,000)రూపాయలను,నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రాచర్ల కనుకయ్యకు ఎల్ ఓ సి (2,50,000) రూపాయలను హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఓడితల ప్రణవ్ బాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ సాహెబ్ హుస్సేన్ నాయకులు ఎలె మధుసూదన్ పోతరవేన సతీష్ యాదవ్ మద్దుల ప్రశాంత్ పటేల్ మండల రాజయ్య పర్లపల్లి ప్రసాద్ పత్తి సమ్మిరెడ్డి గెల్లు కొమురయ్య మండల గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంతకాలం ఈ అద్దె భవన పాఠశాలలు ..?

- గత పదేళ్ల పాలనలో సంక్షోభంలో గురుకులాలు సంక్షేమ హాస్టళ్లు
- సొంత భవనాలు వెంటనే నిర్మించాలి
- విద్యార్థుల సంక్షేమంపై దృష్టిపెట్టాలి!
- పెరిగిన ధరలు కనుగుణంగా స్కాలర్ షిప్ లను పెంచాలి
- భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దేవరకద్ర ఎమ్మెల్యే కు వినతి పత్రం
- ఎస్ఎఫ్ఐ కొత్తకోట మండల కార్యదర్శి మొగిలి



**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబరు 27:** ఆర్థిక స్తోమత లేని పేద కుటుంబాలు తమ కన్న బిడ్డల భవిష్యత్తు కోసం ప్రభుత్వ విద్యనే ఆధారమని భావించి సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల్లో చేర్పిస్తారు. ప్రభుత్వమైతే,పేద విద్యార్థులకు మంచి విద్య అందించడానికి అండగా ఉంటూ ఉచిత విద్య, వసతి భోజనం అందిస్తూ పేద విద్యార్థుల విద్యా వికాసానికి తోడ్పాటును ,బాల బాలికలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామని చెబుతున్నారు. కానీ ఆ మాటలు ఆచరణలో మాత్రం సాధ్యం కావడం లేదని ఎస్ఎఫ్ఐ కొత్తకోట మండల కార్యదర్శి మొగిలి ఆరోపించారు. వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రంలో అద్దె భవనంలో కొనసాగుతున్న గురుకులాలు మరియు స్కూల్ కళాశాల హాస్టళ్లకు వేంటనే సొంత భవనాలు నిర్మించాలని,భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేల క్యాంప్ ఆఫీస్ ల ముట్టడి వినతి పత్రం అందజేయు కార్యక్రమంలో భాగంగా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టల్లో విద్యార్థులకు అన్నంలో పురుగులు రావడం,ఆహారం కల్తీ జరగడం,ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు అస్వస్థత, హాస్టల్లోకి వన్యప్రాణులు రావడం విద్యార్థుల భయాందోళనలు ఇలా నేడు హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పరిష్కరించకపోతే హాస్టల్ అంటే ధడేల్ అనే పరిస్థితి ఉందని కోరారు.గత పదేళ్లుగా పక్కా భవనాలు లేక సర్కారు పాఠశాలలు దీనావస్థలో ఉన్నాయని అన్నారు. విద్యార్థుల సంక్షేమం పై దృష్టిపెట్టాలని,గత ప్రభుత్వం తన పదేళ్ల పాలనలో సంక్షేమ హాస్టళ్లు,గురుకులాలపై ప్రత్యేక శ్రద్ధ చూపి,నిధులు కేటాయించి,ఎప్పటికప్పుడు మెస్ చార్జీలు పెంచి,సొంత భవనాలు నిర్మించి ఉంటే నేడు విద్యార్థులకు ఇన్ని ఇబ్బందులు ఉండకపోవు అని అన్నారు.

**డిమాండ్స్**

1. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అద్దె భవనంలో కొనసాగుతున్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని
2 పెరిగిన ధరలు కనుగుణంగా స్కాలర్ షిప్ లను పెంచి విద్యార్థులకు ఇవ్వాలి.
3.రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న రూపాయలు 8,300 వేల కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలి.
4.దేవరకద్ర నియోజకవర్గంలోని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి.
5 .కొత్తకోట మండలానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి.

ఐదు అంశాలతో కూడిన డిమాండ్ల తో వినతి పత్రంలో రాసి అందజేశామని తెలిపారు.
దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి సానుకూలంగా స్పందించి విద్యారంగ సమస్యలు పరిష్కారమయ్యే దిశగా కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కొత్తకోట మండల కార్యదర్శి మొగిలి అధ్యక్షులు రాజ వర్ధన్ మండల కమిటీ సభ్యులు గణేష్ భరత్ భాను సాయి తదితరులు పాల్గొన్నారు.

# కష్ట పడితేనే కాంగ్రెస్ పార్టీలో పదవులు





- ఘనంగా సీడీసీ చైర్మన్ ప్రమాణస్వీకారం
- ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి
- దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి
- వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబరు 27:** కష్టపడితే కాంగ్రెస్ పార్టీలో పదవులు దక్కుతాయని,గత 40 ఏళ్లుగా పార్టీకి సేవ చేస్తూ,కష్ట కాలంలో పార్టీని వీడకుండా పనిచేసిన విషయాన్ని గుర్తించి గొల్ల బాబు కు పార్టీ పదవి ఇచ్చి గౌరవించిందని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి,దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో సీడీసీ చైర్మన్ పి.చంద్రశేఖర్ రెడ్డి (గొల్ల బాబు) ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి,దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి,వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి.తదనంతరం ఏర్పాటుచేసిన సభలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు,గత ప్రభుత్వం 7 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన,గత ప్రభుత్వ విధ్వంసాన్ని చక్కదిద్దుకుంటూ గత ప్రభుత్వం చేసిన అప్పులకు నెలకు 6000 వేల కోట్ల మిత్తి కట్టుకుంటూ ఒక్కొక్కటిగా ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని సూచించారు. అందులో భాగంగా అధికారం చేపట్టిన 2 రోజులకే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,200 వందల యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్,10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ తదితర హామీలు నెరవేర్చామని తెలిపారు.రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశామని, అక్కడక్కడ సాంకేతిక కారణాలతో రుణమాఫీ నిలిచిపోయిన రైతులకు,సమస్యను పరిష్కరించి రుణమాఫీ చేస్తామని,త్వరలో రైతు భరోసా వేస్తామని తెలిపారు. వరి ధాన్యం కోతలు మొదలు కాకముందే రైతుల సౌకర్యార్థం వరి కొనుగోలు కేంద్రాలను ఇప్పటికే ప్రారంభించామని,ఈ సీజన్ నుండి సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నామని తెలియజేసారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై అడ్డగోలుగా ఆరోపణలు చేస్తున్నారని వారికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా అన్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రణవ్ బాబును విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నాయకులకు లేదు

- బీఆర్ఎస్ నాయకుల బాగోతాలు అందరికీ తెలుసు త్వరలో మీ చిట్టాలు బయటికి తీస్తాం.
- కౌశిక్ రెడ్డి ఇకనైనా హుజురాబాద్ అభివృద్ధిపై దృష్టి పెట్టు.
- ఎన్నికల్లో ఇచ్చిన 1000కోట్ల హామీ ఏమైంది
- అవినీతి,అరాచకాలకు కేరాఫ్ అడ్రస్ బిఆర్ఎస్ పార్టీ

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి అక్టోబరు 27:** హుజురాబాద్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి వొడితల ప్రణవ్ ను విమర్శించే నైతికత,స్థాయి బిఆర్ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదివారం రోజున పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలాగా అధికార పక్షంలో ఉన్నప్పుడు ఒక లాగా మాట్లాడుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నాడని శనివారం రోజున బిఆర్ఎస్ నాయకులు మాట్లాడిన మాటల్లో నిజం లేదని ఇంకోసారి ఇలాంటి మాటలు మాట్లాడితే వారు చేసిన అరాచకాలు బాగోతాలు బయటకు తీస్తామని హుజురాబాద్ మాజీ మార్కెట్ చైర్మన్ కొండాల్ రెడ్డి మార్కెట్ పదవిని అడ్డుపెట్టుకొని ఏమేమి చేశాడో ప్రజలందరికీ తెలుసునని త్వరలోనే అవన్ని బయటికి వస్తాయని హెచ్చరించారు.హుజురాబాద్ నుండి ఎమ్మెల్యేగా కౌశిక్ రెడ్డిని గెలిపిస్తే హుజురాబాద్ అభివృద్ధిని గాలికి వదిలేసి హైదరాబాద్ లో కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావు ల సంచులు మోస్తూ పని చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకో సారి ప్రణవ్ బాబు పై అవాకులు చవాకులు పేలితే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.




ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లూరి కిరణ్ సొల్లు బాబు నేరెళ్ళ మహేందర్ గౌడ్ కొలిపాక శంకర్ సందమల్ల బాబు సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మిడి దొడ్డి రాజు తునికి రవి గంటా కిరణ్ రెడ్డి కె ఆర్ భిక్షపతి యండి చాంద్ పాషా పుల్ల రాధ బుర్ర రేణుక యండి రియాజ్ సొల్లు సునిత షిలగాని లక్ష్మి సునిత రిబ్కా సిగ లత తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే

**మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు**

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి అక్టోబరు 27:** తెలంగాణలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని మాజీ మంత్రి బిజెపి రాష్ట్ర నాయకులు నేరెళ్ల ఆంజనేయులు అన్నారు. ఆదివారం రోజున జమ్మికుంట పట్టణంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ అనేక రకాల హామీలతో తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆంజనేయులు మండిపడ్డారు. అనతికాలంలోనే ప్రజల చేత చీత్కరించుకున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని మాజీ మంత్రి ఆంజనేయులు చురకలంటించారు. గతంలో పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి అధోగతి పాలు చేసిందని మాజీ మంత్రి దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి భవిష్యత్ లేదని జోస్యం చెప్పారు. తెలంగాణలో బిజెపికి అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని దానికి అనుగుణంగా బిజెపి కార్యకర్తలు పనిచేసి పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు



చేయించాలని బీజేపీ కార్యకర్తలకు సూచించారు. జమ్మికుంట పట్టణంలో పెద్ద ఎత్తున బీజేపీ సభ్యత్వం చేయించిన పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్,మరియు పట్టణ కమిటీని ఆంజనేయులు అభినందించారు. మాజీ మంత్రి వెంట బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు జిల్లా కార్యదర్శి చెన్నమాధవుని నరసింహ రాజు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ పల్లపు రవి తాగూర్ రాజేష్ అప్పం మధు యాదవ్ మోడం రాజు బూరుగుపల్లి రామ్ అప్పల రవీందర్ కొండపర్తి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# లైఫ్ స్పాన్ ఆస్పత్రికి బెస్ట్ ఎమర్జింగ్ అవార్డు అందజేత

**ఆస్పత్రి సేవలను అభినందించిన వైద్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 27:** వైద్యరంగంలో ప్రభుత్వ నిబంధనలకు లోబడి ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తున్న లైఫ్ స్పాన్ యాజమాన్యాన్ని తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అభినందించారు. తక్కువ కాలంలో మంచి పేరు తెచ్చుకొని వైద్య రంగంలో ప్రజలకు అనారోగ్య బారిన పడిన వారికి ప్రాణ నష్టం లేకుండా ఎమర్జెన్సీ సేవలో ఎంతో ఓర్పుతో వైద్యం అందించడంలో లైఫ్ స్పాన్ ఆస్పత్రి నిష్ణాత్మమైన సేవలందిస్తూ ముందుకు సాగుతుందన్నారు. అత్యవసర సేవలు, కార్డియాక్ అరెస్టులు, బ్రెయిన్ స్ట్రోక్ లు ఎక్కువగా జరుగుతున్న ఈ రోజుల్లో క్రిటికల్ కేర్ విభాగంలో ప్రత్యేక దృష్టి సారించి ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచి ప్రాణాలు కాపాడడంలో లైఫ్ స్పాన్ యాజమాన్యం వైద్య బృందం ముందంజలో ఉందని మంత్రి అభినందించారు.





హైదరాబాద్ జంట నగరాలలో సామాన్య ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తూ సేవల్లో ముందున్న లైఫ్ స్పాన్ ఆస్పత్రికి తెలంగాణ ప్రభుత్వం బెస్ట్ ఎమర్జింగ్ అవార్డును ప్రకటించింది. ఈ అవార్డును మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా లైఫ్ స్పాన్ ఆస్పత్రి డైరెక్టర్లు డాక్టర్ నరేంద్ర రామ, డాక్టర్ సురేష్ రాజు డాక్టర్ ప్రేమ్ కుమార్, డాక్టర్ అనిల్ కుమార్ లు అవార్డును అందుకున్నారు. లైఫ్ స్పాన్ హాస్పిటల్ రాబోయే రోజుల్లో మరింత ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. తమ సేవలు గుర్తించి అవార్డును అందించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి డైరెక్టర్లు కృతజ్ఞతలు తెలిపారు.

## మూసి సుందరీకరణ పేరుతో
# ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న కాంగ్రెస్

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి**

**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి అక్టోబరు 27:** మూసీ సుందరీకరణ పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అడ్డ గూడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు చిప్పలపల్లి మహేందర్ పొన్నాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. 2014లో మూసి రివర్ ఫ్రంట్ పేరుతో మూసిని సుందరీ కరణ చేయాలని ఆలోచన బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే మూసి ప్రక్షాళన చేయడం ప్రారంభించారన్నారు. కానీ మూసి ప్రక్షాళన చేయాలంటే 30 వేల కోట్ల రూపాయలు అయ్యే ఖర్చును కాంగ్రెస్ ప్రభుత్వం ఒక లక్ష యాభై వేల కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రజాధనాన్ని కొల్లగొట్టి ఇతర రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో గెలవడం కొరకై ఖర్చు చేస్తుందన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదన్నారు. రైతులకు రైతు భరోసా ఇస్తానని ఇంతవరకు ఇవ్వకుండా యాసంగి సీజన్ కే రైతు భరోసా ఇస్తామని రైతులను మోసం చేస్తున్నారన్నారు. మూసి సుందరీకరణ పేరుతో మానాయకుంటలో కాంగ్రెస్ మూసి పునర్జీవన సభ ను బ్రిడ్జి నడిరోడ్డు పైన నిర్వహించడం వల్ల స్టేజీని గుద్దుకొని బ్రతుకుతెరువు కోసం వచ్చిన 17 ఏళ్ల యువకుడు మృతి చెందడం జరిగిందన్నారు తక్షణమే మృతుని కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రే షియా ప్రకటించాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శనాల



అంజయ్య, పూలపల్లి జనార్దన్ రెడ్డి తీగల నర్సిరెడ్డి ఎల్లెంల వీరస్వామి గూడెపు పరమేష్ బాలెంల అరవింద్ పూజారి సైదులు బాబురావు రాజు అయోధ్య దయాకర్ నరసయ్య పరమేష్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మూసి ప్రక్షాళన చేసి గోదావరి నీళ్లు మూసీ నది లోకి
# తీసుకురావడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి అక్టోబరు 27:** మూసి ప్రక్షాళన చేసి గోదావరి నీళ్లు తెచ్చి మూసీ నది సస్యశ్యామలం చేయడమే మా ప్రభుత్వ లక్ష్యమని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం లు అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండలంలోని మానాయ కుంట గ్రామం బ్రిడ్జి వద్ద ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మద్దతుగా మూసీ నది పరివాహక రైతుల ఆత్మీయ సమ్మేళనం సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. మంచి చేయాలి మురికి కూపంలో బతుకుతున్న ప్రజలకు దారి చూపాలి అన్న ఆలోచన తోటి మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమం మూసి ప్రక్షాళన అని అన్నారు. పేద ప్రజల సంక్షేమం గురించి పట్టించుకోకుండా ప్రతిపక్ష పార్టీలు కేవలం ప్రభుత్వాన్ని బద్నాం చేయడమే లక్ష్యంగా మాట్లాడుతున్నారని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తుండే విధంగా ఒక ఆధునిక సిటీగా హైదరాబాదు ను తీర్చి దిద్దుతుంటే దరిద్రపు ఆలోచనతో విష ప్రచారం చేస్తున్నారని తెలిపారు. అదే విధంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ మూసీ నది మీద ఎంతోమంది ప్రజలు రైతులు ఆధారపడి ఉన్నారు అని అన్నారు. కానీ ఆ కాలుష్యం వల్ల పండించే పంట అమ్ముకునే పరిస్థితి లేదని అన్నారు. 300 కోట్లతో తుంగతుర్తి నియోజకవర్గంలో తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూలుకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు . ఇంటిగ్రేటెడ్ పదేళ్లలో వాళ్లు చేయలేనిది మేము చేస్తున్నాం కాబట్టి వాళ్లు ఓర్వలేక పోతున్నారన్నారు. అదే విధంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ మూసి ప్రక్షాళన చేసి మూసిని సస్యశ్యామలం చేస్తామని హైదరాబాదు మురికి, కంపెనీ వ్యర్థాలతో మూసి కలుషితమవుతుంది .దీని వల్ల తరతరాలు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇటువంటి దుర్భరమైన పరిస్థితిలో ఉన్న మూసి నదిని





ప్రక్షాళన చేసి నాటి పరిస్థితి తెచ్చుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసోజు శంకరమ్మ సీనియర్ నాయకులు జ్ఞాన సుందర్ మండల పార్టీ అధ్యక్షులు పోలెబోయిన లింగయ్య శాలి గౌరారం అధ్యక్షులు సమరం రెడ్డి మోత్కూరు మండల పార్టీ అధ్యక్షులు వంగల సత్యనారాయణ అడ్వకేట్ యుగంధర్ కొప్పుల నిరంజన్ రెడ్డి ఇటికాల చిరంజీవి గూడెపు పాండు బాలెంల సైదులు బాలెంల సాగర్ గూడెపు బాబు సీనియర్ నాయకులు నాయకురాలు రైతులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమర వీరుల సంస్మరణ వాలీబాల్ పోటీల్లో మెట్ పల్లి కి బహుమతి




**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి అక్టోబరు 27:** అక్టోబరు 21 పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాల సందర్భంగా జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు వాలీబాల్ టోర్నమెంట్ లో మెట్ పల్లి సబ్ డివిజన్ కు చెందిన డీఎస్పీ ఉమా మహేశ్వర రావు ఆధ్వర్యంలో సర్కిల్ వాలీబాల్ టీం ఫైనల్ మ్యాచ్ కు చేరుకుని టోర్నమెంట్ లో మెట్ పల్లి సర్కిల్ కు చెందిన వాలీబాల్ టీం రెండవ బహుమతి పొందగా అట్టి బహుమతిని ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా మెట్ పల్లి సర్కిల్ పరిధిలోని మల్లాపూర్ మెట్ పల్లి మండలాలకు చెందిన వాలీబాల్ ఆటగాళ్లను డిఎస్పి ఉమామహేశ్వర రావు మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి మెట్ పల్లి ఎస్సై చిరంజీవి మల్లాపూర్ ఎస్సై కిరణ్ కుమార్ లు వాలీబాల్ టీం ను శాలువాతో సత్కరించారు . ఇట్టి సందర్భంగా శ్రీ ఉమామహేశ్వరరావు మెట్ పల్లి సబ్ డివిజన్ లోని వాలీబాల్ ఇతర క్రీడా కార్యక్రమాలను పర్యవేక్షించాలని సర్కిల్ కు చెందిన ఎస్సై లకు సూచించారు
ఇట్టి కార్యక్రమంలో డిఎస్పి వెంట వాలీబాల్ టోర్నమెంట్ ను ముందుండి నడిపించిన రిటైర్డ్ గంగాధర్ ను శాలువాతో సత్కరించారు

## మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలి








**ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**

**షణ్ముఖ వెలుగు ముధోల్ ప్రతినిధి అక్టోబరు 27:** ప్రతి ఒక్కరు మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన ముధోల్ లోని హిందు వాహిని ఉత్సవ కమీటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహనీయు ల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజర య్యారు. ఈ సందర్భంగా గ్రామంలోని తానూర్ బైపాస్ రోడ్డు కూడలి వద్ద భగత్ సింగ్ విగ్రహానికి ప్రత్యేక పూజలను చేసి విగ్రహాన్ని ఆవిష్కరించి డీజే సౌండ్స్ మధ్య యువకుల నృత్యాలతో ఊరేగింపు ర్యాలీ గా వెళ్లి అన్నబహు సాఠే విగ్రహానికి పూజలను చేసి విగ్ర హావిష్కరణ చేశారు. అదేవిధంగా ముధోల్ లోని ప్రధాన కూడలి వద్ద స్వామి వివేకానంద విగ్రహానికి ఆవిష్కరించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ భగత్ సింగ్.. ఈ పేరు వింటేనే రోమాలు నిక్క బొడుచుకుంటాయన్నారు.ఆయన స్వాతంత్ర్య పోరాట శైలి నేటి యువతకు ఆదర్శమని పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తి దాయకమన్నారు. అణగారిన వర్గాలను చైతన్యవంతం చేసిన అన్నా బాహు సాఠే కృషిని అందరూ స్మరించుకోవాలన్నారు.కుల వివక్ష నిర్మూలన కోసం నిరంతరం పోరాడిన మహా యోధుడని కొనియాడారు. భారతదేశ ఖ్యాతిని మన సంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అన్నారు. భారతదేశంలోనూ, పాశ్చాత్య దేశాల్లోనూ తన గురువు రామకృష్ణ పరమ
హంస పేరు మీదుగా రామ కృష్ణ మిషన్, రామకృష్ణ మఠాలను స్థాపించి ఎందరో విద్యావంతులను సమాజ సేవకు అంకితం చేశారన్నారు.నేటి యువత మహనీయులను ఆదర్శం గా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి లక్ష్మీ నర్సాగౌడ్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ముత్యం రెడ్డి పీఎసిఎస్ డైరెక్టర్ ధర్మ పురి సుదర్శన్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రోళ్ల రమేష్ వీడిసి అధ్యక్షులు గుంజల నారాయ ణ,మండల బీజేపీ అధ్యక్షులు కోరి పోతన్న మాజీ ఎంపీటీసీ దేవోజీ భూమేష్ మండల మహిళా మోర్చా అధ్యక్షులు దీపాలి నాయకులు తాటివార్ రమేష్ ధర్మపురి శ్రీనివాస్, వరగంటి జీవన్,కదం సంతోష్ పటేల్, బత్తి నొల్ల సాయి హిందు వాహిని అధ్యక్షులు సారథి రాంకి,నాయకులు హిందూ వాహిని కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## ఆపదలో ఉన్నవారికి ఎర్ర రక్త కణాలు దానం చేసిన దిలీప్

**షణ్ముఖ వెలుగు భైంసా ప్రతినిధి అక్టోబరు 27:** సాక్షి మెటర్నిటీ హాస్పిటల్ లో డెలివరీ పేషెంట్ కు రక్తం తక్కువ అవడం వలన డాక్టర్ పద్మావతి చెప్పగానే బ్లడ్ డోనర్స్ గ్రూపులో పోస్ట్ చేసిన వెంటనే సమాజ సేవ కోసం ఎప్పుడు ముందు ఉండే వ్యక్తి దిలిప్ మెసేజ్ చూసి ఫోన్ చేసిన వెంటనే




స్పందించి జీవన్ దాన్ రక్త నిధి కేంద్రానికి వచ్చి రీప్లేస్మెంట్ ఎబి పాజిటివ్ ఎర్ర రక్తకణాలు అందజేశారు ఒక నిండు ప్రాణాన్ని కాపాడాడు ఇప్పటి వరకు 8 సార్లు రక్తం ఇవ్వడం జరిగిందని ఇలాగే ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు ఆపదలో మేమున్నాం అంటున్న బ్లడ్ డోనర్ గ్రూపు సభ్యులు

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com